


పెనుమాక
నాగేశ్వరరావు


శివరావు జిల్లా గ్రంథాలయంలోకి అడుగు పెట్టాడు. అప్పటికే కొద్దిమంది ఆనాటి దినపత్రికల్ని చదువుతూ కూర్చు న్నారు.

గ్రంథాలయానికి సమీపంలో ఉన్న మోహనరంగనాయకస్వామి ఆలయంలో గంటల మోతలు విన్పిస్తున్నాయి.

తనూ ఓ కుర్చీలో కూర్చుని ఓ ఆంగ్లదిన పత్రిక నందుకున్నాడు శివరావు. రాజకీయ వార్తలకు ఏమాత్రం ప్రాధాన్యం ఈయకుండా ముందుగా ఉద్యోగ సమాచారం ప్రచురింపబడే పేజీల్లోకి దృష్టి సారించాడు.

డిగ్రి పూర్తయిన దగ్గర్నుంచీ ఓ చిరుద్యోగం సంపాదించుకోవాలనే ఆరాటంతో ప్రతిరోజూ క్రమం తప్పకుండా లైబ్రరీకి వెళ్లడం, అనువైన దనిపించిన ఉద్యోగ ప్రకటనకు ఉత్సాహంగా స్పందించి అప్లికేషన్ పంపటం, గత రెండు సంవత్సరాలుగా శివరావు దినచర్యలో భాగంగా మారింది.

ఒక్కొక్క ఉద్యోగ ప్రకటన పరిశీలిస్తున్న శివరావు దృష్టి ఓ చోట నిలిచింది. మరింత శ్రద్ధగా ఆ ప్రకటన ఆమూలాగ్రంగా చదవ నారంభించాడు.

అ దో పెద్ద పేరున్న ప్రయివేటు సంస్థ. వాళ్లు ఇస్తామని ప్రకటించిన జీతాలు, అలవెన్సులూ శంకర్రావుకు తృప్తి కలిగించాయి. ప్రభుత్వోద్యోగులకుండే ఇతర సదుపాయాలు కూడా ఇస్తామనటం మరింత ఉత్సాహాన్ని కలుగజేసింది.

వారు నిర్దేశించిన కనీస విద్యార్హతలకంటే అదనపు అర్హతలే వున్న శివరావుకు ఎలాగయినా ఆ ఉద్యోగం సంపాదించుకోవాలన్న కోరిక, పట్టుదల

కలిగాయి.

రెట్టించిన ఉత్సాహంతో ప్రకటన చివరివరకు చదివిన శివరావు ఆఖరి వాక్యం చదివి అవాక్కయ్యాడు.

"ఈ ఉద్యోగానికి దరఖాస్తులు ఫలానావారు మాత్రమే పంపవలెను" అన్నదే ఆ ప్రకటనలోని ఆఖరి వాక్యం

నిరుత్సాహ పడిపోయాడు శంకరావు. నీరుకారిపోయాడు. ఆ కొద్ది నిమిషాల్లో అత నూహించుకున్న భవిష్యత్తు అతన్ని వెక్కిరించింది. నీరసం ఆవరించింది.

మరింకే ప్రకటనలు చూడాలనిపించక అన్యమనస్కంగా, ఆవేదనతో గ్రంథాలయం నుంచి బయటకు నడిచాడు శంకర్రావు

* * *

అలా ఒక వర్గం వారికే ఉద్యోగార్హత కలుగ చేయటం, చదువుకు, ప్రతిభకు, అనుభావానికి ప్రాధాన్యం ఇవ్వకపోవటం అన్యాయం అనిపించింది శంకర్రావుకు.

మిత్రులముందు తన ఆవేదనను వెళ్లబోసుకున్నాడు. అందరికీ ఆ ప్రకటన చూపించాడు. దాదాపు అందరూ శివరావు అభిప్రాయంతో ఏకీభవించారు. అన్యాయమంటూ ఆక్రోశించారు.

తనే చొరవ తీసుకొని సదరు ఆంగ్ల దినపత్రికకే కాకుండా తెలుగుదినపత్రికలన్నిటికీ కూడా ఉత్తారాలు రాశాడు శంకర్రావు.

అలాంటి ఉద్యోగ ప్రకటనలు అన్యాయమనీ, ప్రభుత్వం సదరు కంపెనీపై చర్య తీసుకోవాలని అభ్యర్థిస్తూ పత్రికా ముఖంగా పోరాటం ప్రారంభించాడు శివరావు.

ఒకేవర్గం వారికి మాత్రమే ప్రవేశాన్ని పరిమితం చేస్తూ ఉద్యోగావకాశాలు కల్పించటం అన్యాయమే కాదు —అక్రమం కూడాననీ, కులాతీత మతాతీత లౌకిక రాజ్యంలో ఇలాంటి పక్షపాత ధోరణి సమంజసం కాదనీ... ఇలా.. ఇలా తన ఆవేదననంతా ఓ సుదీర్ఘ లేఖ రూపంలో తయారుచేశారు.

ఆ ఉత్తరం చివరన అతనొక్కడే కాకుండా మరో పాతిక మంది మిత్రులు చేత కూడా సంతకాలు పెట్టించాడు. ఉత్తరానికి ఫోటో స్టాట్ కాపీలు తీయించాడు. రాత ప్రతిని సదరు ఉద్యోగం ప్రకటించిన సంస్థకు పంపాడు. కాపీలను తత్సంబంధిత అధికారులకు ఫంపాడు.

ఓ ఇరవై రోజుల తర్వాత శివరావు ఉత్తరానికి సమాధం వచ్చింది ఆ సంస్థ యాజమాన్యం వారి నుండి. వారి జవాబు తెలుసుకున్న శివరావు విస్తుపోయాడు. అతని మెదడు మొద్దుబారింది. అచేతను డయ్యాడు.

అప్పుడే తన వద్దకు వచ్చిన ఓ మిత్రుడి చేతికి కంపెనీ వారు పంపిన కవరు నందించాడు మౌనంగా.

"మిత్రులు శివరావుగారికి.

నమస్కారం. సాధారణంగా మా కంపెనీకి వచ్చే ఇలాంటి ఉత్తరాలకు సమాధానం ఇవ్వడం అరుదైన విషయం. అసలలాంటి ఉత్తరాలు మా దాకా చేరవు. మా ఉద్యోగులే అటువంటి ఉత్తరాలను చింపి బుట్టదాఖలా చేస్తుంటాటరు. ఊహించని రీతిలో మీ సుధీర్ఘ లేఖ మా దాకా వచ్చింది. అందులోని మీ ఆవేదననీ, ఆవేశాన్ని అర్థం చేసుకున్నాం. అంత ఓపికగా రాసిన ఉత్తరానికి సమాధానం రాయటం సమంజసమూ, సంస్కారమూ అని భావించి ప్రత్యేకంగా మీకు జవాబు రాయటం గమనించండి.

"మీ విద్యార్హతలన్నీ చూశాక, ఇంత చదువూ చదువుకొని కూడా ఇంకా పాత కాలం భావాలతో, పాత తరాల అర్థాలతో మీరు ఎలా మనుగడ కొనసాగిస్తున్నారో అర్థం కావటం లేదు.

"మారిన కాలమాన పరిస్థితులు కూడా గమనించకపోవడం, తదను గుణంగా మారకపోవడం చాలా విచారకరం. మీ అజ్ఞానానికి చింతిస్తున్నాం.

"మారిన అర్థాల కోసం నిఘంటువుల్లో" వెతుక్కుని మరోసారి ఆలోచించుకోండి.

"భవదీయ

"......"

## అభిమానుల గురించి...



నటీనటుల అభివృద్ధికి టానిక్ అభిమానుల ఉత్తరాలు! ఎవరు ఎలా అనుకున్నా, నా అభిమానులు నాకు రాసే ఉత్తరాలలో నిజం ఉంటుంది. అందుకే నా అభిమానుల ఉత్తరాలు చదువుతూ పరవశించి పోతాను. వారు ఇచ్చే ఎన్నో సూచనలు నా అభివృద్ధికి తోడ్పడతాయి. నాకు మంచిఅవకాశాలతో పాటు, మంచి అభిరుచి ఉన్న అభిమానులు లభించడం నా అదృష్టం!"— అంటున్నది అందాల రోజా.

సేకరణ : సుధ



## ఆంధ్ర మహిళా సమాజం (బరంపురం) వార్షికోత్సవాలు

స్వాతంత్ర్య సమరానికి, గ్రంథాలయ ఉద్యమానికి, స్త్రీ జనోద్ధరణకూ వేదికైన బరంపురంలో ఒకనాటి ప్రముఖ సంఘసేవకురాలు గాదె చుడుకుడుతమ్మ 1906లో స్థాపించిన ఆంధ్ర మహిళా సమాజం 89వ వార్షికోత్సవాలు ఇటీవల ఘనంగా జరిగాయి. ఆ మహిళాసమాజం అధ్యక్షురాలు మోణంగి కామేశ్వరి సభకు అధ్యక్షత వహించగా, శ్రీమతి ఇంద్రగంటి జానకీబాల (విజయవాడ) ముఖ్యఅతిథిగా, డాక్టర్ ఇ.జె. మార్క్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు.